క్లుప్తంగా

గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు



గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందజేస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

కోదాడరూరల్ : అర్హులైన గీత కార్మికులందరికీ ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందజేస్తుందని కొండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గీత కార్మికులను ఆయన సేఫ్టీ మోకులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగి జ్యోతి, సోమగాని ఖాజాగౌడ్, ఏడుకొండలు, నరసింహారెడ్డి, పాపిరెడ్డి, నరేష్, వెంకన్న, వీరస్వామి ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్

మునగాల : మండలంలోని మాధవరం గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పలువురు గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

23న బహిరంగ సభ



సభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : స్వాతంత్య్ర సమరయోధుడు, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్లలో ఈనెల 23వ తేదీన నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌డీ హుస్సేన్, వాస కరుణాకర్, భిక్షం, జయరాజు, వీరబాబు, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలి



ఓరుగంటి విజయలక్ష్మిని సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

కోదాడ : మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎస్.రావు కోరారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన ఓరుగంటి విజయలక్ష్మిని గురువారం కోదాడలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయ్‌శేఖర్, బెలిదె భరత్, ఇమ్మడి సతీష్‌బాబు, రంగా కోటేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, యాదా కిరణ్, ఓరుగంటి పాండు, రోహిత్ వంగవీటి గురునాథం, శ్రీనివాసరావు, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

గరిడేపల్లి : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గుండు రామాంజీగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు షేక్ మునీషాచాంద్‌మియా, సందీప్, పరమేష్, నాయకులు సోమయ్య, ముత్యాలగౌడ్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, సైదులు, సాంబయ్య, వెంకన్న, అంజయ్య, కృష్ణమూర్తి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ కోరారు. ఈ నెల 25న జీపీ కార్మికులు నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్‌కు అనుమతి ఇవ్వాలని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ట్రెజరీలో నిలిచిన ఆరు నెలల కార్మికుల వేతనాలు విడుదల చేయాలని కోరారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. రామారావు, ఇషాక్, వెంకటచారి, రాజు, సైదులు, వెంకన్న, నరసయ్య, రాములు, శ్రీను పాల్గొన్నారు.

కూలీల ‘ఉపాధి’ బాట

- ముమ్మరంగా ఉపాధి హామీ పనులు
- కాల్వల పూడికతీత, రోడ్ల వెంట కంపచెట్ల నరికివేత, డొంక దారుల మరమ్మతు పనులు చేస్తున్న కూలీలు
- కూలీల సంఖ్య మరింత పెంచేలా అధికారుల సన్నాహాలు



నడిగూడెంలో పంట పొలాలకు వెళ్లే రహదారి మరమ్మతు పనులు చేస్తున్న కూలీలు

నడిగూడెం : మండలవ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, వెంకట్రాంపురం, కరివిరాల, కాగిత రామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, తెల్లబల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట, ఎకలాస్‌ఖాన్‌పేట తండా, రామాపురం గ్రామాల్లో గత కొద్ది రోజులుగా ఉపాధి పనులు చేపడుతున్నారు. ఫీడర్ ఛానల్, ఫీల్డ్ ఛానల్ కాల్వల పూడికతీత, రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్ల తొలగింపు, పంట పొలాలకు వెళ్లే రహదారుల మరమ్మతులు, రైతుల వ్యవసాయ భూములకు సంబంధించిన పనులు చేస్తున్నారు. మండలంలో 15 గ్రామ పంచాయతీల లో దాదాపు 2250 మందికి పైగా ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా.. ప్రస్తుతం 1160 మందికిపైగా కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఎంపీడీఓతో పాటు ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 24 నుంచి ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

62 పశువుల కొట్టాలు మంజూరు..

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులు 62 మందికి ఉపాధి హామీ పథకం నుంచి పశువుల కొట్టాలు మంజూరయ్యాయి. కొట్టాల నిర్మాణ పనులు కూడా పూర్తి కావొచ్చాయి. ఒక్కో పశువుల కొట్టానికి ప్రభుత్వం రూ.80 వేలు మంజూరు చేస్తోంది. నేరుగా ఆ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అదనపు ఖర్చు అయితే రైతులే భరిస్తున్నారు. అలాగే మండల పరిధిలోని వేణుగోపాలపురంలో ఉపాధి హామీ పథకం కింద రెండు బోర్‌వెల్స్ రీచార్జ్ చేపడుతున్నారు.

పండ్ల తోటల సాగు..

ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల సాగు చేపట్టేందుకు చెన్నకేశ్వాపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో ఏడుగురు రైతులకు సహకారం అందిస్తున్నారు. నిమ్మ, మామిడి, సపోట తోటల సాగుకు ఇప్పటికే గుంతలు తీయించారు. గుంతలు తీయించిన దగ్గర నుంచి మూడు సంవత్సరాల వరకు రైతులకు ఎరువులు, పురుగుమందుల కోసం ప్రభుత్వం రైతుకు నేరుగా నగదు చెల్లించనున్నది.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. మండలానికి చెందిన కూలీలందరికీ పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో రైతులకు సంబంధించి పలు రకాల సబ్సిడీలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలి.

– రవీందర్, ఏపీఓ, నడిగూడెం

సేవలో వాసవి క్లబ్ ముందుండాలి



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న విజయలక్ష్మి, క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలని క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. నిక్షయ పథకం కింద టీబీ రోగులకు గురువారం నేరేడుచర్లలోని ఎస్ఆర్కే అపార్ట్‌మెంటులో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు ఈనెల 23న మిర్యాలగూడలోని ఎంవీఆర్ ఫంక్షన్ హాల్‌లో క్లబ్ తొలి క్యాబినేట్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐఈసీ అధికారి విద్యా సంకల్ప్ దర్శి శ్రీనివాస్‌రావు గుప్తా హాజరవుతారని తెలిపారు. జిల్లా క్యాబినేట్ సభ్యులు, వాసవి, వనితా క్లబ్‌లు సకాలంలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో వాసవి, వనిత క్లబ్‌ల అధ్యక్షులు ఈగా శ్రీనివాస్‌రావు, గరిణె జ్యోతి, కార్యదర్శి ఐతా సుమంత్, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్‌చార్జ్ రాచకొండ శ్రీనివాస్‌రావు, అమ్మకు గౌరవం జిల్లా ఇన్‌చార్జ్ కందిబండ శ్రీనివాస్‌రావు, లక్ష్మీనర్సింహారావు, కొత్త లక్ష్మణ్, కందిబండ వాసంతి, లక్ష్మీప్రసన్న, సోమప్ప ఆలయ చైర్మన్ సత్యనారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.

‘పది’ విద్యార్థులు గమనించాలి

కోదాడ : నేటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ సలీంషరీఫ్ గురువారం తెలిపారు. కోదాడ టాలెంట్ స్కూల్ (కేటీఎస్) సెంటర్ అడ్రస్ భవానీనగర్ అని హాల్‌టికెట్లపై తప్పుగా వచ్చిందని, కేటీఎస్ స్కూల్ విజయవాడ రోడ్డులో ఉందని ఆ సెంటర్ పడిన విద్యార్థులు గమనించాలని కోరారు.

సాయి మందిరంలో అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని అయ్యప్ప ఆలయంలో ఉన్న సాయి మందిరంలో గురువారం మండల కేంద్రానికి చెందిన కోట నారాయణమ్మ జ్ఞాపకార్థం కుమార్తె, అల్లుడు భ్రమరాంబిక–తూముల మల్లికార్జున్ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. సాయిమందిరం నిర్వాహకులు దేవినేని రవికుమార్, భక్తులు పాల్గొన్నారు.

శ్రవణ్ కుటుంబానికి అండగా ఉంటాం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



శ్రవణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుజూర్‌నగర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో జరిగిన శ్రవణ్ దశదినకర్మలో మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రవణ్ కుటుంబానికి, వారి పిల్లల చదువుకు అండగా ఉంటామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, నాయకులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



చిలుకూరులో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



నడిగూడెంలో..

చిలుకూరు : ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం చేశారని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించడం పట్ల హర్షిస్తూ గురువారం చిలుకూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దెల శ్రీను, మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, నాయకులు బాలు, పెద్ద వెంకటేశ్వర్లు, పాపయ్య, శ్రీమన్నారాయణ, పాపయ్య, పిచ్చయ్య, ప్రశాంత్, వీరస్వామి, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నెలో..

నేరేడుచర్ల : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల ఉద్యమ ఫలితమేనని నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ముందుగా గ్రామంలో డప్పుచప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నేరేడుచర్ల మండల కళాకారుల అధ్యక్షుడు దోరేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉట్కూరి భార్గవ సైదులు, నాగరాజు, రాములు, నాగరాజు, సైదులు, వీరబాబు, దుబాయ్ పిచ్చయ్య, కృష్ణమూర్తి, రవి, చంద్రయ్య, సురేష్‌బాబు, సైదులు, లచ్చయ్య తదితరులున్నారు.

మంద కృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ

నడిగూడెం : మంద కృష్ణ మాదిగ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ జరుగుతోందని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గురువారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల విజేతలకు సన్మానం



సన్మానిస్తున్న ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : కోదాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో గెలుపొంది బహుమతులు అందుకున్న హుజూర్‌నగర్ క్రీడాకారులు వర్ర వెంకటరెడ్డి, ధర్మూరి వెంకటేశ్వర్లు, నందిగామ రత్నకుమార్, పారుపల్లి చంద్రశేఖర్‌ను గురువారం పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు చెన్న సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హుజూర్‌నగర్‌కు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తెచ్చిన వారిని అభినందించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి, దేవదానం, వెంకటేశ్వరరావు, కేవీఎస్ మూర్తి, ఎంఎస్ఎన్ రాజు, ఎల్.సత్యనారాయణ, గురవయ్య, ఎస్.విద్యాసాగర్, తాటి ప్రభాకర్‌రెడ్డి, ముక్కా మధుసూదన్, లక్ష్మయ్య, చంద్రయ్య, ఎల్.వెంకటేశ్వర్లు, రాధాదుర్గ, రామలక్ష్మి, పాపిరెడ్డి, కోటయ్య పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కోదాడరూరల్ : తాళం వేసిన ఇంట్లో దొంగలు పట్టపగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన కోదాడ పట్టణంలోని నయానగర్‌లో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. నయానగర్‌కు చెందిన ఉపేందర్ అతని భార్య ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తుంటారు. రోజు మాదిరిగానే వారు ఉద్యోగాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.1.60 లక్షల నగదును దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీచైతన్య హైస్కూల్‌కు కేటాయించిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ కోరారు. ఈమేరకు గురువారం హుజూర్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ డీఏఓ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలోని శ్రీచైతన్య హైస్కూల్ కేంద్ర కార్యాలయంలో ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేసినందున అదే సంస్థకు చెందిన స్కూల్‌లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సబబు కాదన్నారు. పరీక్ష కేంద్రాన్ని రద్దు చేసి స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లేదా క్యాంప్ హైస్కూల్‌లో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట నాయకులు డి.మనోహర్, పి.యల్లారెడ్డి, పి.లింగయ్య, లింగం కృష్ణ ఉన్నారు.

ఠానూనాయక్ స్ఫూర్తితో పోరాడుతాం

మఠంపల్లి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, గిరిజన వీరుడు ఠానూనాయక్ స్ఫూర్తితో ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన 15 హామీలను అమలు చేయాలని పోరాడుతామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోతు బాలునాయక్, భూక్యా పాండు నాయక్ అన్నారు. ఠానూ నాయక్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం మఠంపల్లిలో వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.

ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే

కోదాడరూరల్ : మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలను ఖండించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, అల్సకాని శరభేశ్వరరావు, గుర్వయ్య, నర్సింహారెడ్డి, నాగిరెడ్డి, రఫీ, నారపరెడ్డి, నాగరాజు, రాజారావు ఉన్నారు.

ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదం చరిత్రాత్మకం



అనంతగిరి : మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోదాడరూరల్ : గుడిబండలో సీఎం, మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

అనంతగిరి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించడం చరిత్రాత్మకం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం అనంతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, బుర్ర నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, బాబునాయక్, ఈదుల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, కత్రం జ్ఞానేందర్‌రెడ్డి, హనుమంతు వెంకటేశ్వరరావు, ముస్కు మధుసూదన్‌రెడ్డి, బానోతు నాగార్జున, హటియానాయక్, రామారావు, రాఘవరెడ్డి, కిరణ్‌రెడ్డి, చుక్కయ్య, వేణు, నాగేంద్రబాబు, నారాయణ, నరేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో ఆయా వర్గాల్లోని ప్రజలకు మేలు చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లులు అసెంబ్లీలో ఆమోదించడాన్ని హర్షిస్తూ గురువారం మండలంలోని గుడిబండలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, మందలపు శేషు, లిక్కి గుర్వయ్య, గద్దల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి, నాగరాజు, నారపరెడ్డి, రఫీ, రాజారావు, కోటయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం

చిలుకూరు : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, నాయకులు యడవెల్లి పుల్లారావు, గంగిరెడ్డి నాగిరెడ్డి, కొడారు బాబు, బుడిగెం లింగయ్య, సొందుమియా, రాయభారపు వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, గన్నా అశోక్, పొందూరి రమేష్, కొండా నరేష్, అమ్మనాయక్, శ్యామ్, సిరాపురపు భిక్షం, నరసింహారావు, పిల్లుట్ల రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



మునగాలలో పాలాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఉత్తమ్, పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం

మునగాల : ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులను చట్టసభలలో ఆమోదించడంలో ప్రముఖ పాత్ర పోషించిన జిల్లాకు చెందిన మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు కాలె సామియేలు, అమరబోయిన మట్టయ్య యాదవ్, పనస విజయ్, ఈదారావు, నాగరాజు, శ్రీను, గోపి, సాయి, పాషా పాల్గొన్నారు.

ఎల్–36 ఎత్తిపోతల పథకం పరిశీలన



రైతులతో ఈఈ సత్యనారాయణ

నడిగూడెం: మండల పరిధిలోని చెన్నకేశ్వాపురం వద్ద సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా ఉన్న ఎల్–36 ఎత్తిపోతల పథకం మేజర్ కాల్వను గురువారం నీటి పారుదల శాఖ ఈఈ సత్యనారాయణ పరిశీలించారు. ఇటీవల చెన్నకేశ్వాపురానికి చెందిన పలువురు రైతులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిని కలిసి ఎల్–36 ఎత్తిపోతల పథకంలో భాగంగా 4వేల ఎకరాల ఆయకట్టుకు సరిపడేలా సాగునీరు అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎల్–36 పథకం పరిస్థితిని పరిశీలించేందుకు వచ్చిన ఈఈ సత్యనారాయణ రైతులతోనూ మాట్లాడారు. ఎత్తిపోతల కెపాసిటీ పెంచితే నడిగూడెం, మోతె, మునగాల మండలాల రైతులకు సౌకర్యంగా ఉంటుందని, దీనిపై అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డీఈ ఆనంద్, ఏఈ దుర్గయ్య, రైతులు ఉన్నారు.

పశు పోషణతో ఆర్థికాభివృద్ధి

చిలుకూరు : పశుపోషణ రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ తెలిపారు. గురువారం నారాయణపురంలో కోదాడ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కోదాడ మార్కెట్‌లో ప్రతి ఆది, గురువారం మేకలు, గొర్ల సంత నిర్వహించనున్నట్లు తెలిపారు. శిబిరంలో పశువులకు చికిత్స నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, డైరెక్టర్లు తమ్మనబోయిన వీరబాబు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, సెక్రటరీ రాహుల్, పశువైద్యాధికారులు వీరారెడ్డి, శ్రీనివాస్‌రావు, పరిమళ, మాజీ సర్పంచ్‌లు శంకర్, వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

మోతె : మండలంలోని బుర్కచర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండ దేబోరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఉపాధ్యాయులు బి.కరుణాకర్, కె.కృపానిధి, కె.శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్లు, సైదులు, గ్రామ పెద్దలు మారయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

మునగాల : 2014–15, 2016–17 ఆర్థిక సంవత్సరాల్లో ఎస్సీ కార్పొరేషన్ కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన సమాజిక కార్యకర్త రాయిరాల సుమన్ కోరారు. ఈ మేరకు గురువారం లబ్ధిదారులతో కలిసి మునగాల తహసీల్దార్ వి.ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2017–18, 2018– 19 ఆర్థిక సంవత్సరంలో సైతం లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంతవరకు రుణాలు మంజూరు చేయలేదని ఆరోపించారు. లబ్ధిదారులు నూకమళ్ల నాగమణి, కొమ్ము లావణ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న కల్యాణ మహోత్సవం

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కల్యాణ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం తిరుప్పావై సేవా, తిరువీధి ఉత్సవం, మహాకుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రహవనము, ధ్వజారోహణం, సహస్రకమలార్చన, మంగళాశాసనము, తీర్థప్రసాదగోష్ఠి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైహోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్‌రావు అరుణ దంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సంఘబంధం– 1 కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని కలకోవలో గల ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో గురువారం సంఘ బంధం–1 కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షురాలిగా పనస లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా బచ్చలకూరి రేణుక, కార్యదర్శిగా పాతకొట్ల సరిత, సంయుక్త కార్యదర్శిగా మామిడి సుధారాణి, కోశాధికారిగా తంగెళ్ల విజయలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీసీ ఉబ్బవల్లి సత్యం, ఈబీకెలు కుంభజడ పద్మ, పనస లక్ష్మయ్య, సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల 33 బై11 కేవీ సబ్‌స్టేషన్, ముకుందాపురం 33 బై11 కేవీ సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు చేపడుతున్నందున శుక్రవారం ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు, దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలోని ఎల్లాపురం 11 కేవీ ఫీడర్ మరమ్మతులు చేపడుతున్నందున ఈ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ ఇన్‌చార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నేరేడుచర్ల : పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్డులో గల మసీదులో ముస్లింలకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, దొండపాటి అప్పిరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథం, శ్రీను, వెంకట్‌రెడ్డి, వెంకన్న, లక్ష్మారెడ్డి, భిక్షారెడ్డి, యూసుఫ్, ఖాదర్, ఖాసీం, సోహెల్ ఉన్నారు.

వెంకటయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

మునగాల : కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లేపల్లి వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య అన్నారు. మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. వెంకటయ్య దశదిన కర్మ సందర్భంగా ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని బుచ్చిపాపయ్య అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు జిల్లేపల్లి శ్రీనివాస్, సొంపంగు గోపి, జిల్లేపల్లి బాలకృష్ణ, గుర్వయ్య, సురేష్, సాంబయ్య, దానియేలు, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

హుజూర్‌నగర్ : ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన దిన కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత ఇళ్లు లేక ఎంతో మంది నిరుపేదలు అద్దెకు ఉంటూ ఇంటి కిరాయి కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు తెలిపారు. ఇళ్లు లేని కార్మికులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

20 శాతం నిధులు కేటాయించాలి

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చందర్‌రావు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.57 శాతం మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మునగాల : మండల కేంద్రంలోని ట్రినిటి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సూర్యాపేట చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాటోతు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జానకి వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్‌రాజు, ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.